Total No. of Questions : 58 ]

Total No. of Printed Pages : 4 ]

**Code No. 05**

**June/July, 2011**

# TELUGU

Time : 3 Hours 15 Minutes ]　　　　[ Max. Marks : 100

I. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో సమాధానములు వ్రాయుము : $5 \times 1 = 5$

1) 'ద్రౌపది నివేదనం' వ్రాసిన కవి ఎవరు ?

2) శ్రీనాథుని బిరుదులేవి ?

3) జానకి ఎవరి ప్రక్క నిలబడింది ?

4) బాతాఖాని నేతలెవరు ?

5) ఖడ్గ తిక్కన ఎవరితో యుద్ధం చేయలేక వెన్నిచ్చి వస్తాడు ?

II. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో సమాధానములు వ్రాయుము : $5 \times 1 = 5$

6) మూషిక రాజు పేరేమిటి ?

7) తెలుగు కవుల్లో మొదటి ఘోషను తెచ్చిన కవి ఏవరు ?

8) ఎవరి మరపు రక్షణ కల్పిస్తుంది ?

9) సామెతలు ఎటువంటివి ?

10) 'మానవుని అమూల్యమైన సొమ్ము' ఏది ?

III. ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగము లేకుండా పూరించుము : $1 \times 4 = 4$

11) బారులు తీర్చి .......................... పెండ్లి కూతురై.

12) ఎంతటి మాట .......................... పుల్కరించుచున్.

[ Turn over

IV. ఈ క్రింది పద్యములలో *ఒకదానికి* భావము వ్రాయుము : 1 × 5 = 5

13) అజినాషాఢ ధరుండు ప్రౌఢతర భాషాతి ప్రగల్భుండు నీ
రజ బంధు ప్రతిమాన తేజుడు జటా రాజచ్ఛటా తామ్ర మూ
ర్ధజు( డేకాకి, వటుండు బ్రాహ్మణుడు విశ్వమార్థముం బోలెనా
త్రిజగన్మోహన మూర్తి సన్నిధికి నేతెంచెన్ వనాంతంబునన్.

14) స్వాగతమో స్వయంవర సమాగత రాజకుమారులార! మీ
యాగ మనమ్ముచే హృదిప్రహర్ష పరిప్లుతమయ్యె
ఈ ధనుర్యాగమునందు శంకర శరాసన మెక్కిడునెవ్వ
డా మహాభాగు వరించు నాయనుగు పట్టి సమస్త సభా ముఖమ్మునన్.

V. ఈ క్రింది వానిలో *రెండింటికి* సమాధానాలు వ్రాయుము : 2 × 4 = 8

15) ద్రౌపది వేణిముడి విప్పి ఏమన్నది ?

16) జనకుని ప్రకటనను వివరిచండి.

17) ఖడ్గ తిక్కన కదన రంగానికి పోతూ తండ్రితో ఏమన్నాడు ?

VI. ఈ క్రింది ప్రశ్నలలో *రెండింటికి* సమాధానములు వ్రాయునది : 2 × 4 = 8

18) పావురాలు కలిగిన ఆపద ఎలాంటిది ?

19) 'బోన్‌సాయ్' అంటే ఏమిటో వివరించండి.

20) 'ఏడ్స్' అదుపు కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి ఎట్టిది ?

VII. ఈ క్రింది వానిలో *మూడింటికి* సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయుము : 3 × 3 = 9

21) ఒకండిది తీర్ప గావలెన్.

22) ఎత్తుపై ఎత్తుల ఆట సాగించిరంత.

23) తెలుగు భాష వారి కృషికి ఎంతైనా ఋణపడి వుంది.

24) కుదింపు వాక్యానికి ప్రాణం.

25) గురువు పేరు నిలుపువారు శిష్యులే కదా !

26) మన వ్రేలితోనే మన కంటిని పొడిపించు ప్రయత్నమిది.

VIII. ఈ క్రింది వానిలో ఒకదానిని గురించి వ్రాయుము : 1 × 9 = 9

27) విశ్వనాథుని విజయాలు.

28) తిమ్మరుసు పాత్రచిత్రణ.

29) నాగమ నాయకుడు రాయలను ఎదిరించిన విధం.

IX. ఈ క్రింది వానిలో మూడింటిని విడదీసి సంధి పేరు, సూత్రం వ్రాయుము : 3 × 2 = 6

30) చతురోపాయాలు

31) పుణ్యాత్ముడు

32) అభ్యుచితము

33) ఘనైక్యత

34) జగన్మోహిని

35) మనోరథము

X. ఈ క్రింది వానిలో నాల్గింటికి విగ్రహవాక్యములు వ్రాసి, సమాసములను పేర్కొనుము : 4 × 1 = 4

36) విషాద రోషములు

37) సప్త సముద్రాలు

38) తరళాక్షి

39) మంచిమాట

40) అనుదినము

41) హస్తి యుగ్మము

XI. ఈ క్రింది వానిని గణవిభజన చేసి, యతిని గుర్తించి, అది ఏ పద్యపాదమో తెలుపుము : 4

42) పరమ పావనుఁడయ్యెనో పద్మనయన!

XII. ఈ క్రింది వానిలో అలంకారాన్ని వివరించుము : 4

43) అల్కమది నిల్పితి రక్కెసతాల్మి జిచ్చోడి గట్టినయట్లు

XIII. ఈ క్రింది వానిలో ఒకదానిని గురించి వ్రాయునది : 1 × 9 = 9

44) విద్యార్థులు - సంఘ సేవ

45) వరకట్న సమస్య

46) దూరదర్శిని

[ Turn over

XIV. 47) ఈ క్రిందివానిని సంక్షిప్తీకరించండి : 5

అభ్యుదయ కవితా యుగం నిజానికి భావకవితా యుగం మీద, ప్రబంధ యుగం మీద ఒక పెద్ద తిరుగుబాటు. భావ కవులు చేయదలచుకొని కూడా అది చేయులేక పోయారు. వారు ఎన్నుకొన్న కావ్య వస్తువులు రచనా రీతి, కవి సమయాలు మొదలగునవన్నీ ప్రబంధ యుగానికి చాల దగ్గర చుట్టాలే, అనుకొన్నంత కొత్తగా ఏమీ లేక పోవటంచేత అభ్యుదయవాదం విజృంభించింది. అభ్యుదయవాదం విజృంభించటానికి ప్రథమ కారణము మార్క్సిస్టు దృక్పథం. రష్యాలో వచ్చిన విప్లవం ప్రపంచములో అన్ని దేశాల్లోని అన్ని వర్గాల ప్రజలనూ ఒక ఊపు ఊపిందంటే అతిశయోక్తి కాదు.

XV. 48) ఈ క్రింది విషయమును తెలుగునకు అనువదించునది : 5

The good and the bad are the two forces seen in nature. Conflict between these two is in the evidence everywhere. In Ramayana the good elements are designated as Rishis or the holy people. The bad are the Rakshasas as everintent on aggression and menace to the good. The bad species are in evidence at all levels and they are all taken into account in Ramayana.

XVI. ఈ క్రింది వానిలో రెండు సామెతలను వివరించి వ్రాయునది : $2 \times 3 = 6$

49) కోటి విద్యలు కూటికొరకే

50) అనువు గాని చోట అధికుల మనరాదు.

51) అందితే సిగ అందకుంటే కాళ్ళు.

52) పిట్టకొంచెం కూతఘనం.

XVII. ఈ క్రింది వానిలో *నాల్గింటికి* వ్యతిరేక పదాలను వ్రాయునది : $4 \times 1 = 4$

53) సంతోషం

54) అవసరం

55) వెలుగు

56) ధైర్యం

57) సాధ్యం

58) కొత్త